# ఎప్పటికి గుర్తుంటా

— గంటి రమాదేవి

రైలు బయల్దేరడానికి ఇంకా పది నిమిషాలు వుంది. విరూపాక్షరావు టు టైర్ కంపార్టుమెంటులో తన పక్క పరచుకుని క్రిందికి దిగాడు. సికింద్రాబాదు రైల్వేస్టేషను పట్టపగలులా వుంది రాత్రి పదైనా.

బయట చంచల నిలబడివుంది. రైల్వేస్టేషను దీపాల వెలుగులో మరో దీపంలా వెలుగుతోంది. పువ్వులు కుట్టిన లేత నీలంరంగు అమెరికన్ జార్జెట్ చీర కట్టింది. ముదురు నీలంరంగు జాకెట్టు పొందికగా వంటికి అతుక్కుని వుంది ప్రతి కదలికలోను. చీరపై కుట్టిన పూలు లైట్ల కాంతిని ప్రతిఫలింప జేస్తున్నాయి. సన్నని నడుము కింద తెల్లని ఇసుక ఎడారిలో, నీలి సముద్రం మధ్యలో చిన్న దీవిలా నిగనిగ మెరుస్తూ బొడ్డు.

నుదుటికి బేస్ మేకప్ సన్నగా నల్లటి ఐలైనర్ కనుబొమ్మల క్రింద ఐ షాడోస్ కనురెప్పలకు లైనింగ్ ముక్కుకు పక్కగా చిక్ బోన్స్ మీద పౌడరు రాసింది. దవడల క్రిందుగా "పింక్" రంగులో "రూజ్" క్రింద పెదవికి ఎరుపురంగు లిప్‌గ్లాస్ (మెరిసే పదార్థం) పైపెదవి క్రింద భాగంలో లిప్‌స్టిక్. ఆ పైన లిప్‌లైనర్. చేతివేళ్ళకు, కాలివ్రేళ్ళకు పెయింట్.

విరూపాక్షరావు చంచలను చూసి నిట్టూర్చాడు. వ్యాపారంలో ఎప్పుడూ అంచనా తప్పి ఎరుగడు. అరవై దాటుతున్న తను చంచలను వివాహం చేసుకుని తప్పు చేశాడా?

చంచలకు కొంతదూరంలో సుదర్శనం నిలబడి వున్నాడు. తెలటి షర్టు "టకిన్" చేసి బౌటై కట్టుకున్నాడు. నల్లని బ్రష్ మీసం. ఒత్తుగా వున్న జుట్టు పక్కగా దువ్వాడు. సుదర్శనం జుట్టు ఎప్పుడూ చెదరనివ్వడు. సుదర్శనం విరూపాక్షరావు దగ్గర చీఫ్ ఎకౌంటెంటు. టాక్సేషన్ మేటర్స్, లీగల్ మేటర్స్, ఎమ్.ఆర్.టి.పి. ఫ్యాక్టరీ లైసెన్సులు, పర్మిట్లు కస్టమ్స్, ఎక్సైజ్ పనులు చూస్తూ వుంటాడు.

"ఓ.ఎన్.జి.సి. వర్కు కాంట్రాక్ట్ కోసం ట్రై చేస్తున్నాను. పనైపోగానే విమానంలో వచ్చేస్తాను. ఎల్లుండి సాయంత్రం ఇంట్లో వుంటాను" విరూపాక్షరావు అన్నాడు చంచలతో.

"ఎల్లుండా! రేపు సాయంత్రం ఫ్లైట్‌లో రాకూడదా?" చంచల అంది పైకి. (నువ్వు ఎప్పుడొచ్చినా ఒక్కటే ముసలి పీనుగా - అనుకుంది లోపల)

విరూపాక్షరావు తీక్షణమైన చూపులు తను ఒక క్షణంలో వెయ్యోవంతు పరధ్యానంగా వుండడం చూసినట్టు గ్రహించింది. మాట మారుస్తూ అంది.

"ఇటువంటి వాటికి సుదర్శనాన్ని పంపించవచ్చుగా... యజమాని వెళ్ళకపోతే పనులు జరుగవా?"

"కంట్రాక్టుల విషయంలో నేను తీసుకున్నట్టుగా డెసిషన్సు ఫ్రీగా అతను తీసుకోలేడు. సిట్యుయేషను మారినప్పుడు నన్ను కన్సల్టు చేయాలనుకుంటాడు. అది టైము వేస్టు..."

రైలు విజిల్ వేసింది.

"నేను లేని ఈ మూడు రోజులు సుదర్శనం నీ అవసరాలు చూసుకుంటాడు... బై చంచలా... బై సుదర్శనం..." అంటూ తన కంపార్టుమెంటులోకి వెళ్ళిపోయాడు. చంచల సుదర్శనం ఒకళ్ళనొకళ్ళు చూసుకున్నారు. ఇద్దరిలోని ఒకే ప్రశ్న! "నేను లేని మూడు రోజులు సుదర్శనం నీ అవసరాలు చూసుకుంటాడు" ముసలాయనకు విషయం తెలిసిపోయిందా?

రైలు ప్లాటుఫాం దాటి ముందుకు వెళ్ళిపోయింది.

చంచల, సుదర్శనం బయటకు వచ్చారు. కారు బయటకు తీసి కూర్చున్నారు.

* * *

రాత్రి ఒంటిగంట... రైలు ఏదో స్టేషనలో ఆగింది. అందరూ దిగుతున్నారు.

"ఇదే స్టేషను?" విరూపాక్షరావు అడిగాడు.

"సికింద్రాబాద్." ఎవరో చెప్పారు.

"సికింద్రాబాదులో పది గంటలకు బండి బయలుదేరింది. ఇప్పుడు ఒంటిగంట. ఇంతసేపు బండి నడుస్తూనే వుంది. మూడు గంటల ప్రయాణం చేసి సికింద్రాబాదు చేరుకుందా?" అనుకున్నాడు విరూపాక్షరావు. జనం చాలా మంది దిగిపోయారు. బయట రైల్వే ఆఫీషియల్‌ని అడిగాడు.

"ఆలేరు దాటిన తర్వాత గూడ్సు బండి ఒకటి పట్టాలు తప్పింది. రెండు, మూడు వేగన్లు ట్రాక్ మీద కొట్టేసాయి. అందుకే బండి వెనక్కు తీసుకొచ్చాం" అన్నాడు.

* * *

టేక్సీ ఫేర్ పే చేసి గేటుతీసి లోపలికు వెళ్ళబోతున్న విరూపాక్షరావు ఒక్కసారి ఆగిపోయాడు. అడుగులో అడుగు వేసుకుంటూ బెడ్‌రూం దగ్గర ఆగిపోయాడు. లోపల ఏవో నీడలు కదులుతున్నాయి. మెల్లిగా మాటలు

**ఉరుములులేని పిడుగుల్లా వినిపించాయి ఆమెకు ఆ మాటలు. విరూపాక్షరావు వెళ్ళిపోగానే దభాలున తలుపేసుకొని, దాచిన సూటుకేసులో నోట్లు దిమ్మరించింది. పరీక్షగా చూసింది. ఏవి దొంగవో తెలియడంలేదు.**

సుదర్శనం గొంతు.

"ముసిలాడు 'వేమ లేని ఈ మూడురోజులు సుదర్శనం నీ అవసరాలు చూసుకుంటాడు' అన గానే నా గుండె గుభేలుమంది"

"నాకు అనుమానం వచ్చింది" సన్నగా చంచల గొంతు

విరూపాక్షరావు తలలో అగ్నిపర్వతాలు పేలుతున్నాయి ఆవేశంగా చేతికర్రతో తలుపు మీద కొట్టబోయి ఆగిపోయారు మళ్ళీ మాటలు-

"ముసలి పీనుగకి తెలిసినా ఏం భయంలేదు అంతగా అయితే విడాకులిస్తాడు వాడిచ్చే భరణం భారీగానే వుంటుంది. పెద్ద ఆస్తిపరుడుకదా! అలాగేనా మనకి లాభమే..."

"అప్పుడు నువ్వు నన్ను పెళ్ళాడుతావా?" కిలకిల నవ్వులు చంచలవి.

"అమ్మో! పోలిగామీ (బహుభార్యాత్వం క్రింద బుక్ అయిపోతాను" సుదర్శనం అంట న్నాడు భయంగా.

విరూపాక్షరావు నిలదొక్కుకున్నాడు వ్యాపారంలో ఎన్నో ఒడుదుడుకులు ఎదుర్కొని దక్కా ముక్కీలు తిన్న అనుభవం విరూపాక్ష రావుది. వెనక్కి తిరిగాడు.

ఒక గంటతర్వాత ఆయన చేసుకున్న టాక్సీ మహబూబ్‌నగర్ వైపు దూసుకుపోతోంది.

ఆయన మెదడులో ఎన్నో ఆలోచనలు పగ...ప్రతీకారం...ఆయన మనసును ఊడికిస్తున్నాయి. తను తలుచుకుంటే ఇద్దర్నీ చంపగలడు చట్టంనుండి తప్పించుకునే సామర్థ్యం, తెలివితేటలు తనకున్నాయి. జీవితాంతం గుర్తుండేటట్టు చెయ్యాలి

టాక్సీ పిల్లలమర్రి దాటి వేగంగా పోతూవుంది తెల్లవారుతోంది.

* * *

హోటలు రూములో కూర్చుని. రెండురోజుల ఆలోచించి చక్కని పథకం వేశాడు విరూపాక్ష రావు. తనని మోసగించి ఎవరూ సుఖపడలేదు. 'నేనంటే ఏమిటో చూపిస్తాను. చంచలా... సుదర్శనం...' పళ్ళు పటపటా కొరికాడు విరూపాక్షరావు.

* * *

"మీ కోసం ఎయిర్‌పోర్టుకెళ్ళాను, ఏడుగంటల ఫ్లైట్‌లో వస్తారని. మీరు ముందే వచ్చేశారేం?" కుర్చీలో కూర్చుని వున్న విరూపాక్షరావును చూస్తూ అంది చంచల

పరీక్షగా చూశాడు చంచలను విరూపాక్షరావు 'మేకప్‌కు ఒకగంట పట్టివుంటుంది' అనుకున్నాడు మొగలిపువ్వులా మెరిసిపోతూ వుంది. మొగలి పువ్వులో మిన్నాగులుంటాయి.



"ఆం...పనికాలేదు అక్కడ అందుకే మళ్ళీ రైల్లో వచ్చేశా! ఆరుగంటలకు స్టేషనులో దిగి ఇంటికొచ్చేసరికి మీరెవరూ లేరు. సుదర్శనం ఏడీ?"

"సుదర్శనమా? ఇంత ప్రొద్దున్నే ఎందుకుంటాడు?" విస్మయంగా అంది చంచల.

"నువ్వు భయపడతావని రాత్రి యిక్కడే పడుకుంటాడేమోనని అనుకున్నాను"

చంచల ముఖం పాలిపోవడం గమనించాడు విరూపాక్షరావు.

చంచల లేని ఆ గంటసేపు విరూపాక్షరావు తన పథకంలో మొదటి స్టెప్ పూర్తిచేశాడు

* * *

తన రూములోని గ్లాసు డోర్సులో నుంచి చూస్తూ వున్నాడు విరూపాక్షరావు ఏదో ఫోన్ కాల్ రావడం, కోటు వేసుకుని సుదర్శనం బయటకు వెళ్ళడం చూసి. చిన్నగా నవ్వుకున్నాడు

* * *

"రెండేళ్ళ కితం నేను టోకియోలో 'హాటు కౌంటర్ ఇండస్ట్రియల్ ఎస్సియేషన్' అనే సెమినార్‌కు వెడుతూండగా నన్నేమన్నా వో

గుర్తుందా?" విరూపాక్షరావు గొంతు ఖంగుమం టోంది.

ఎదురుగా సుదర్శనం కూర్చుని వున్నాడు కొంత దూరంలో చంచల.

తమిద్దరినీ ఇలా సమావేశపంచినప్పుడు ఏదో కొంప మునగుతుందని అనుకున్న ఇద్దరూ ఇప్పుడు విరూపాక్షరావు జపాను గురించి, తన ట్రిప్ గురించి మాట్లాడుతుంటే అయోమయంగా వుంది.

సుదర్శనం గొంతు సవరించుకుని అన్నాడు-

"యాజ్ ఎ కాస్ట్ ఎకౌంటెంటుగా అప్పుడు అది మీకు అనవసరం అన్నాను. ఎందుకంటే మన దేశంలో ఇప్పుడున్న టెక్నాలజీ అంతా దిగుమతి చేసుకున్నదే! ఈ 'అవుటలీడ్ టెక్నాలజీ' గురించి ఎవరికి ఆసక్తి వుంటుంది? ఇండియన్ పరిశ్రమలలో గూఢచారి చర్యలు ప్రారంభం కావడానికి ఇంకో పాతికేళ్లు పట్టొచ్చు అన్నాను"

"గుడ్...బాగా గుర్తుంది. అయితే నీ అభిప్రాయం తప్పు అని, ఇండస్ట్రీలో కాకపోయినా పర్సనల్‌గానైనా అది పనికొస్తుందని ఇప్పుడు నువ్వు తెలుసుకుంటావ్"

విరూపాక్షరావు కాలుతున్న పైపును టేబులు మీద వుంచారు డబల్ కాట్ బెడ్ పక్కగా బెడ్ లైటు డోములో చెయ్యిపెట్టి ఏదో వస్తువు బయటికి తీశాడు. చంచల సుదర్శనం విభ్రాంతితో చూస్తున్నారు. రికార్డర్ దాన్ని పుష్ చేసి ఆన్ చేశాడు.

"సుర్ ఉర్...ఉర్..."

రికార్డరు ఆపి దాన్ని ఆంప్లిఫయరుకు కనెక్టు చేశాడు ఇప్పుడు మాటలు స్పష్టంగా వినబడు తున్నాయి.

"ఎందుకనవసరంగా కంగారు పడ్తావ్..."

"ఆయనకు తెలిసిపోయింది"

మొదటిగొంతు సుదర్శనానిది. రెండవ గొంతు చంచలది.

"ఏం చేద్దాం" సుదర్శనం అడిగాడు.

"ఈ పీడ ఎలాగోలా వదిలించుకుందాం"

"ఎలాగోలా అంటే"

"అదికూడా చెప్పాలా. ముసలాయన్ను హరీ అనిపించాలంటే లక్షమార్గాలు. ఇక్కడే తింటాడు. ఇక్కడే పడుకుంటాడు తినేదాంట్లో ఏదేనా కలపవచ్చు పడుకున్నప్పుడు ఏ కరంటో పెట్ట వచ్చు".

చంచల గొంతుక వినబడుతోంది.

"నన్ను కంగారు పెట్టకు"

"వెళ్ళిపోతున్నావా?" చంచల గొంతుక

"ఎలాగూ వచ్చావు కదా! ఒక్కసారి"

"ఇంకా నయం"

మాటలు ఆగిపోయాయి. సుదర్శనం, చంచల ముఖాలలో నెత్తురు చుక్కలేదు.

"ఇప్పుడు ఒప్పుకుంటావ్ కదా. నా టోక్యో సెమినార్ ఎంత రిచ్ డివిడెండ్సు పే చేసిందో" పరిహాసంగా అన్నాడు విరూపాక్షరావు

"ఈ టేపుతో మిమ్మల్నిద్దర్నీ ఎడల్టరీ 'ఎటెంప్ట్ టు మర్డర్' క్రింద జైలుకు పంపగలను అలా చేయను...చేస్తే నా గొప్పతనం ఏముంది అందుకే మీకిద్దరికీ ఒక ప్రపోజల్" విరూపాక్షరావు ఇద్దరికేసి పరీక్షగా చూశాడు.

ఆ ప్రపోజల్ ఏమిటా? అని చూస్తున్నారు ఆ ఇద్దరూ.



## నొప్పి

క్యూలో రెండు గంటలు నిలబడి డాక్టర్ దగ్గరకు చేరుకున్నాడు రాఘవులు.

"నీ జబ్బేమిటి?" అడిగాడు డాక్టర్

"మీ దగ్గరకొచ్చే సరికి కడుపునొప్పి వుండేది; ఇప్పుడు నడుంనొప్పి, కాళ్ళ నొప్పులు కూడా మొదలైనాయి" చెప్పాడు రాఘవులు.

—కె సుజాత (ముల్కలపల్లి)

"ఈ సూట్ కేసులో పదివేలున్నాయి ఢిల్లీ, మద్రాసు, బెంగుళూరు తప్ప మరెక్కడకయినా వెళ్ళొచ్చు. ఆ తమిళనాడులో కడయనల్లూరు కూడా వెళ్ళకూడదు ఎందుకంటే ఆ ప్రదేశాలలో నా స్నేహితులున్నారు ఈ వూర్లో నాకు పెద్ద సోషల్ కాంటాక్ట్సు లేవు చంచల ఎవరికీ తెలీదు. ఈ విషయం మన ముగ్గురకూ తప్ప ఎవరికీ తెలియడం నాకిష్టం లేదు నా ఇంట్లో వున్న నౌకర్లిద్దరికీ నేనేదో చెప్పుకుంటాను. చంచల ఎందుకు కనపడడం లేదని అడిగితే..."

సూటుకేసు బల్లమీద పెడుతూ అన్నాడు విరూపాక్షరావు. సూటుకేసు తెరచివుంది. కొత్త పదిరూపాయల నోట్లు. రంగుల ప్లాస్టిక్ రింగ్స్‌తో అందంగా పేర్చబడి వున్నాయి.

ఏదో ప్రళయం సంభవించబోతూందని భయం భయంగా చూస్తూ వున్న చంచల, సుదర్శనం ఈ హఠాత్పరిణామంతో నోటమాట రాక చూస్తూ వున్నారు.


"ఢిల్లీ, మద్రాసు, బెంగుళూరు, కడయనల్లూరు తప్ప ఎక్కడికైనా వెళ్ళొచ్చు అన్నాను కదా. మీరెక్కడికయినా వెళ్ళడానికి నిర్ణయించుకునే శ్రమలేకుండా నేనే రెండు ఫస్టుక్లాసు స్లీపరు టిక్కెట్లు, బుక్ చేశాను బొంబాయికి".

సుదర్శనం బుర్ర వేగంగా పనిచేస్తోంది దీనిలో ఏదైనా మోసం వుందా? బొంబాయి చేరినతర్వాత తమ ఇద్దర్ని చంపి "అరేబియన్ సీ"లో వేస్తే? ఈ డబ్బు ఇచ్చినట్టే ఇచ్చి పోలీసులకు పట్టిస్తే?

"మిస్టర్ విరూపాక్షరావ్? ఇంతవరకు వచ్చిన తర్వాత దాచేదేముంది? నేను అకౌంటెంటును. సమస్యను అన్ని కోణాలలోనుంచి పరిశీలిస్తాను. మిమ్మల్నే హతమార్చాలని చూశాం. అలాటిది

వేస్ట

—మల్లిక్



డబ్బిచ్చి మమ్మల్ని హనీమూన్‌కు పంపడంలో మీకు దురుద్దేశం ఏదీ లేదని గ్యారంటీ ఏముంది?" సుదర్శనం ధైర్యం తెచ్చుకుని అన్నాడు.

"గుడ్ బ్రెయిన్స్...నీ అనుమానాలేమిటో చెప్పు?" చిన్నగా నవ్వుతూ అడిగాడు విరూపాక్షరావు.

"మీరు డబ్బిచ్చినట్టే ఇచ్చి నోట్ల నంబర్లతో సహా పోలీసులకు ఇచ్చి మా మీద దొంగతనం కేసు మోపితే?"

విరూపాక్షరావు లేచాడు. అల్మారాలో నుండి రెండు తెల్ల కాగితాలు తీశాడు మధ్యలో కార్బను పెట్టి ఇలా వ్రాశాడు.

"ఇందుమూలముగా సరిఫై చేసేదేమంటే, శ్రీ సుదర్శనం, చీఫ్ ఎకౌంటెంటు, విరూపాక్ష ఎంటర్ ప్రైజస్‌కు నేను పదివేల రూపాయలు అతని సేవలకు బదులుగా ఇవ్వడమైనది ఇట్లు (సం) విరూపాక్షరావు"

"ఇది చాలా" విరూపాక్షరావు అడిగాడు.

పరిశీలనగా చూసిన సుదర్శనానికి అందులో లోపం ఏమీ కనబడలేదు

ఆ కాగితం తీసి జాగ్రత్తగా జేబులో పెట్టుకుంటుంటే విరూపాక్షరావు అన్నాడు.

"ఆగండాగండి...మరి మీ జాగ్రత్తలో మీరు వుప్పుడు నా జాగత్తలో నేనుండాలిగా...మీరిద్దరూ కార్బన్ కాపీమీద సంతకం పెట్టండి

ఇద్దరూ సంతకాలు చేశారు

"మిస్టర్ సుదర్శనం. ఈరోజునుంచి నీకు జీతంరాదు ఎందుకంటే వుద్యోగంలేదు కాబట్టి బొంబాయిలో ఈ పదివేలు ఖర్చుపెట్టేసే ఎలా? అందుకే కొంత డబ్బు అదనంగా ఇవ్వదలచు కొన్నాను. పదివేలు ... కాబట్టి ఈ పదివేలు ... వాడుకో. అన్నట్టు "హోటల్ మెరిన్ డ్రైవ్స్"లో మీకిద్దరికూ రూమ్ బుక్ చేశాను. ఎందుకంటే బొంబాయిలో ఎకామిడేషను సమస్య. రూమ్ నెం. 13.14

సుదర్శనానికి ఇంకా అనుమానంగానేవుంది. రూము నెంబరు బుక్ చేశాడనగానే అనుమానం ఇంకా బలపడింది "అరేబియన్ సీ"కి తామిద్దరూ బలౌతారా?

"నాకేదో అనుమానంగావుంది బొంబాయిలో మాకేమయినా అయితే..."

నిరసనగా నవ్వాడు విరూపాక్షరావు

"యువార్ కరెక్ట్...సరే...ఈ కాగితాలు తీసుకుని రాస్కో...రాసుకుంటున్నావా? నాకుగాని చంచలకుగాని ఏమైనా జరిగితే విరూపాక్ష ఎంటర్ ప్రైజస్ ప్రొప్రయిటర్ శ్రీ విరూపాక్షరావ్ పూర్తి బాధ్యులు...ఒకే..." క్రింద సంతకాలు పెట్టండి...ఇద్దరూ...కవరుమూసి సీలువేయండి ఆ కవరును ఇంకో పెద్ద కవరులో పెట్టండి సుదర్శనం నీ లాయరుకు ఈ కవరు పంపించు కవరింగ్ నోటులో ఇలా వ్రాయి "నేను పోయిన తర్వాత ఈ కవర్ను తెరవాలి"

విరూపాక్షరావు ప్లాను ఏమిటో అర్థం కావటం లేదు. సుదర్శనానికి చెప్పినట్టు చేశాడు

ఆ రాత్రి బండికే చంచల, సుదర్శనం బొంబాయి రైలెక్కారు

"హేపీ డేస్...యంగ్ కపుల్..." విరూపాక్షరావు ఆ ఇద్దర్నీ వుద్దేశించి అన్నాడు ఆమాటల్లో వ్యంగ్యం సూటిగా ఇద్దరిగుండెల్లో గుచ్చుకుంది

* * *

అనుకున్న ప్లాను ప్రకారం విరూపాక్షరావు మర్నాడు కారుతీసుకు బయలుదేరాడు సుదర్శనం ఇల్లు తేలిగ్గానే దొరికింది. తలుపుతట్టాడు. సుదర్శనం భార్య తలుపు తీసింది. చామనఛాయ రంగులో వుంది. కొంచెం లావు. చంచలను, ఆమెను ప్రక్కప్రక్కన నిలబెట్టిచూశాడు. చంచల మొగలిపువ్వు అయితే ఈమె తాటిఆకు భర్త ఇంటికి రాలేదని ఏమాత్రమూ బెంగవున్నట్టులేదు. ఎంతో తృప్తిగావుంది.

"నా పేరు విరూపాక్షరావు. సుదర్శనం నా కంపెనీలోనే పనిచేసేవాడు"

ఆమె ముఖ కవళికలు పరిశీలిస్తూ అన్నాడు. ఆమెలో ఏ భావమూలేదు

"అతను నీకన్యాయం చేశాడమ్మా. పరాయి స్త్రీని తీసుకుని బొంబాయి వెళ్ళిపోయాడు ఇదిగో వాళ్ళు బొంబాయికి వెళ్ళకముందు వాడిచ్చిన రసీదు" తనజేబులో రసీదు ఆమెకు చూపించాడు.


ఆమె ముఖంలో మార్పు రాలేదు ఇదేదో మామూలు విషయంలా చూస్తోంది.

"నాకు తెలుసండీ...అది నాకు సమ్మతమే" నిబ్బరంగా అంది ఆమె.

"ఆహా! పతివ్రత...అమ్మా! నీలాటివాళ్ళు ఇంకా వున్నారు కాబట్టే ఇంకా లోకం పచ్చగా వుంది, అయితే చిన్న చిక్కు వుందమ్మా!... ఆగనకిచ్చిన పదివేలలో కొన్ని దొంగనోట్లు కలిసాయి. అవి కనక పోలీసులకు దొరికితే ప్రమాదం...ఈ విషయం చెప్పిపోదామని వచ్చా. ఏవి దొంగనోట్లో, ఏవి కావో మీరు గుర్తించలేరమ్మా! కావాలనుకుంటె నన్ను పిలవండమ్మా! నేను సాయంచేస్తా"

ఉరుములులేని పిడుగుల్లా వినిపించాయి

వెనక్కి —మల్లిక్






## లేటు ?

నాటకాలు వేసే నారాయణ మంత్రి అయ్యాడు

ప్రమాణ స్వీకారోత్సవానికి గంట ఆలస్యంగా వెళ్ళాడు.

"ఆలస్యం ఎందుకయింది?" అడిగాడు ముఖ్యమంత్రి.

"మీరిచ్చిన స్క్రిప్ట్ బట్టీ పట్టేసరికి లేటయింది" చెప్పాడు నారాయణ.

—గోపీనాథ్ (పామర్రు)

ఆమెకు ఆ మాటలు విరూపాక్షరావు వెళ్ళిపోగానే దబాలున తలుపేసుకుని, దాచిన సూటుకేసులో నోట్లు దిమ్మరించింది. పరీక్షగా చూసింది ఏవి దొంగవో తెలియడంలేదు

పోస్టాఫీసుకు పరుగెత్తింది బొంబాయి ఫోను చెయ్యడానికి.

కారులో వీధి ప్రక్కగా నిలబడ్డ విరూపాక్షరావు సుదర్శనం భార్య బయటికి పరుగెత్తడం చూసి తను అనుకున్నది జరుగుతున్నందుకు నవ్వుకున్నాడు.

*  *  *

కారు ప్రక్కగాపెట్టి నెమ్మదిగా తలుపు కొట్టాడు విరూపాక్షరావు కొంతసేపయిన తర్వాత తలుపులు తెరుచుకున్నాయి.

నేలమీద కుప్పగా పోసివున్నాయి నోట్లు. లోపలి గదులలో సుదర్శనం భార్యా పిల్లలు వున్నారు. "లోపల చంచల కూడా వుండి వుండవచ్చు" అనుకున్నాడు విరూపాక్షరావు. విరూపాక్షరావు ఏం చెయ్యాలో చెప్పాడు సుదర్శనానికి ఒకొక్కనోటే దీపానికి ఎదురుగా పెట్టి చూస్తున్నాడు. ప్రక్కన కుంపట్లో వేస్తున్నాడు నోట్లు ఒక్కటొక్కటే కాలుతున్నాయి.

*  *  *

"ఎంతో మంచిగా సాయంచేస్తున్న ట్లేచేసి మమ్మల్ని మోసంచేశారు!" సుదర్శనం ఆవేశంగా అన్నాడు. విరూపాక్షరావు చిద్విలాసంగా నవ్వుతున్నాడు

"నేను దొంగనోట్లివ్వడం మోసం...మరి నువ్వు చేసింది...సరే...వదిలెయ్యి ఈ ఫొటోలు ఈ పేపరుకటింగు చూడు".

క్లోజప్‌లో సుదర్శనం మొహం దీపానికి ఎదురుగా నోటుపెట్టుకుని నోటు నంబరు కన్పిస్తోంది స్పష్టంగా. కుంపట్లో సగం కాలిన నోటు ఇంకో ఫొటో పేపరుకటింగులో దొంగనోట గురించి పోలీసుల హెచ్చరిక.

సుదర్శనం మొహంలో కళలేదు జపాను మిని కెమెరాపని ఇది.

"ఇవి పోలీసులకిస్తే ఏమవుతుందో తెలుసా? కాని ఇవ్వను దానికి నువ్వో సాయంచెయ్యాలి. మళ్ళీ ఈ జన్మలో నీ ముఖం చూపించకు దానికి ఒప్పుకోకపోతే ఇవి పోలీసుల చేతుల్లోకి వెళతాయి" విరూపాక్షరావు ఖచ్చితంగాఅన్నాడు. సుదర్శనానికి ఒక అనుమానం పీడిస్తోంది.


"తమరు ఇంతకీమినేటుచేసే తప్పు ఘనంగా ఇలా దొంకతిరుగుడుగా చెయ్యడమెందుకు?" విరూపాక్షరావు సమాధానంచెప్పాడు. ఆ ప్రశ్నకు.

"నీది ఎకౌంటెంటు బుర్ర. నేనో అంత పెనర్ని! ఆ టేపు వుపయోగిస్తే. ఎడల్టరీ. ప్రూవ్ అయి మీకు శిక్షపడుతుంది. కాని పెద్ద పబ్లిసిటీ... స్కాండల్ ... నాకది ఇష్టంలేదు. అందుకే... ఒక స్టెప్‌లో నిన్ను ట్రాప్‌చేసి ఇంకోస్టెప్‌లో నిన్ను కేచ్ చేసా! సో...టిట్ ఫర్ టాట్ ... మోసం ఎన్నటికి గెలవదు అవిశ్వాసంతో నువ్వు చేసినపనికి ఫలితం ముందు ముందు రుచిచూస్తావ్"

సుదర్శనం మెదడులో సమస్యలు పాముల్లా తిరుగుతున్నాయి. ఈతముల్లులాంటి భార్య పిల్లలు. మిన్నాగుల మనసుకల చంచల. నిరుద్యోగం. కాలి నిరుపయోగమైన పదివేలు. విరూపాక్షరావు చేతిలో మృత్యుదేవతలా టేపు. ఫొటోలు..."

సుదర్శనం! నేను మీకెప్పటికీ గుర్తుంటాను విరూపాక్షరావు అనుకున్నాడు తృప్తిగా! ✱


# మూలవ్యాధివల్ల వచ్చే మొలలు ఆపరేషన్ లేకుండా ముడుచుకుపోయేలా చేసేందుకు ఔషధం




## ప్రెపరేషన్ హెచ్ మలాము నిముషాల్లో దురద, బాధ పోగొట్టుకోండి

ప్రెపరేషన్ హెచ్‌తో నిజానికి ఆపరేషన్ లేకుండానే ఆ తాలూకు మొలలు ముడుచుకు పోతాయి. మరీ ఉధృతమైన స్థితిలో వుంటే తప్ప, మూలవ్యాధి ముదిరి పోయినప్పటికీ. ఆ దెబ్బతిన్న కండరాలు తొందరగా నయమై, మొలలు, దురద, వీటినుంచి ఉపశమనం కలుగుతుంది. ప్రెపరేషన్ హెచ్, జారుడు చేసి, మంటను తగ్గించడంతోబాటే, ఎక్కువ బాధలేకుండా విరోచనము అయ్యేలా చేస్తుంది.

అప్లికేటర్‌తో సహా 50 గ్రాము 30 గ్రాము మరియు 15 గ్రాము ట్యూబులలో అన్ని మందుల షాపుల్లోనూ దొరుకుతుంది.

*Regd. User of TM: Geoffrey Manners & Co. Ltd.

254 PH-62-TL